## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని మాజీ ఆలయ చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు సోదరుడి కనిష్ట పుత్రుడు వివాహ రిసెప్షన్ ఆహ్వాన మేరకు హాజరై బొజ్జయ్య కళ్యాణ మండపంలో నూతన వధూవరులు మణికంఠ, వెంకట భవ్య కుసుమ కుమారి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌంట్స్ అండ్ గైడ్స్ స్టేట్స్ సెక్రటరీ మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు ఎన్ ఎం డి ఎస్ ఎస్ గౌరవాధ్యక్షులు, ఆర్.టి.ఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కోడేగంటి నబి రసూల్

## ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందున స్థానిక పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు



మడకశిర, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందున రేపు మడకశిర పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు మన మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప మరియు రాష్ట్ర ఎస్ఇసి మెంబర్ గోవర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రెఫరెండం ఇవ్వబడును

కావున ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తాలూకా నాయకులు మండల నాయకులు పట్టణ నాయకులు పంచాయతీ నాయకులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు కౌన్సిలర్లు మాజీ చైర్మన్లు మాజీ డీలర్లు అనుబంధ విభాగ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరికి మనవి

## ఎమ్మెల్యేపై లంచం ఆరోపణలు -- విచారణకు డిమాండ్



ఆదోని, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధిపై ₹50 లక్షల లంచం ఆరోపణలపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు.
ఈ వివాదం మరింత ముదిరితే రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని హెచ్చరిస్తూ, తక్షణమే నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. టిడిపి నాయకుడు సాదీ గుజిరి రౌఫ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో, ఆయనతో పాటు ఎమ్మెల్యేను లై డిటెక్టర్ పరీక్షకు లోబరచి నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేశారు.
అదేవిధంగా, ఆదోని షాహీ జామియా మసీదులో బైలాస్ ప్రకారం ఎన్నికలు నిర్వహించి మసీదు అభివృద్ధికి మార్గం సుగమం చేయాలని కోరారు. ప్రస్తుత ముతవల్లి సాదీ రౌఫ్ పదవీకాలం ముగిసి ఆరేళ్లు కావస్తున్నా ఎన్నికలు జరగకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు చొరవతో సమస్యలు పరిష్కరించి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.
నూర్ అహ్మద్ రాష్ట్ర కార్యదర్శి, ఎంహెచ్పీఎస్

## తాటి చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి



ఆదోని, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
ఆదోని మండలం పెద్దతుంబలం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన హుసేని తాటి చెట్టు ఎక్కి కాయలు కత్తిరించే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. తీవ్ర గాయాలైన అతడిని చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.
హుసేని మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

## గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశా, మాజీ సర్పంచ్ వడ్డే రమాదేవి



కూడేరు ,ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
కూడేరు మండలం చోళసముద్రం గ్రామపంచాయతీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం, పిల్లల విద్య, మహిళల అభ్యున్నతి, మరియు గ్రామంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో గత ఐదు సంవత్సరాలు మీ అందరి ఆశీర్వాదాలతో సర్పంచ్‌గా ప్రజా సేవ చేసే భాగ్యం నాకు కలిగిందిని నా సర్పంచ్ పదవీ కాలం ముగిసినందున ఈ సందర్భంలో, ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మరి ముఖ్యంగా ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎమ్మెల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్స్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు, యానిమేటర్లు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి వార్డు సభ్యులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందికి మరియు అధికారులకు అనధికారులకు పత్రికా విలేకర్లు, మాజీ సర్పంచ్ వడ్డే రమాదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
మీ అందరి సహకారం లేకుండా ఈ ప్రయాణం సాధ్యపడేది కాదని మీరు నాపై ఉంచిన నమ్మకం, ఎప్పటికీ మరువలేనిదని
పదవి ముగిసినా, మీ సేవలో నేను ఎప్పుడూ ముందే ఉంటానని మాజీ సర్పంచ్ వడ్డే రమాదేవి అన్నారు.

## గుత్తేదారుల నిర్లక్ష్యం చికెన్ వ్యర్థాల విహారం...



కదిరి , ఏప్రిల్ 8 (అనంతప్రభ)
కదిరి మున్సిపల్ పరిధిలోని 42వ జాతీయ రహదారి పై చికెన్ వ్యర్థాలు గుత్తేదారుల నిర్లక్ష్యంతో విహరిస్తున్నాయి. మున్సిపల్ అధికారులు పట్టణ పరిధిలో చికెన్ విక్రయదారుల నుండి వ్యర్థాలను సేకరించడానికి టెండర్ ప్రక్రియను నిర్వహిస్తారు. పట్టణంలో చికెన్ విక్రయించే దుకాణాల నుండి వ్యర్థాలను తీసుకుపోవడానికి టెండర్ ను దక్కించుకున్న కాంట్రాక్టర్ ఒక ప్రత్యేకమైన వాహనం ద్వారా వ్యర్థాలను చేపల చెరువులకు తరలిస్తారు. ఈ క్రమంలో చికెన్ వ్యర్థాలతో నిండి ఉన్న వాహనం నుండి దుర్వాసన విపరీతంగా వెదజల్లుతుంది. కాబట్టి ఒక నిర్ణీత సమయంలో మాత్రమే వ్యర్థాలను తీసుకుపోవడానికి వివాహనం చికెన్ దుకాణాల నుండి సేకరించి తరలిస్తారు. ఇటీవల కదిరి మునిసిపల్ పరిధిలోని ప్రధాన కూడలి జాతీయ రహదారుల పై వ్యర్థాలను వదిలేస్తున్నారు. నిత్యం రద్దీ గా ఉన్న ప్రదేశాలలో ఇలాంటి సంఘటనలు జరగడంతో ఆరోపణలు లేకపోలేదు. వివిధ రకాల పనులపై పట్టణానికి విచ్చేసే ప్రజలు మరియు పురవాసులు చికెన్ వ్యర్థాల దుర్వాసనకు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇది గుత్తేదారుల నిర్లక్ష్యమా.... అధికారుల వైఫల్యం.. అర్థం కాని అయోమయ పరిస్థితిల్లో పుర ప్రజలు సతమతమవుతున్నారు. అసలు చికెన్ వ్యర్థాలను సేకరించే టెండర్ ప్రక్రియ జరిగిందా... లేదా... అన్నది ప్రశ్నార్థకంగా మారింది. "అమరావతి వెలుగు" ప్రతినిధి స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వివరణ కోరగా చికెన్ వ్యర్థాలను తొలగించే టెండర్ ను అనంతపురం జిల్లాకు చెందిన వారు దక్కించుకున్నట్టు ఆయన తెలిపారు. గుత్తేదారులపై పుర ప్రజలు అనేకమార్లు ఫిర్యాదులు రావడంతో వారిని మందలించామన్నారు. దాదాపు 3 లక్షల రూపాయలకు టెండర్ ను సొంతం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ చికెన్ వ్యర్థాలను తొలగించడంలో గుత్తేదారుల నిర్లక్ష్యమా... అధికారుల వైఫల్యమా... కారణమంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. పదేపదే చికెన్ వ్యర్థాలు రోడ్డుపై దర్శనం ఇవ్వడంతో అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వరుసగా ఇప్పటికే మూడు ప్రదేశాలలో చికెన్ వ్యర్థాలు దర్శనమివ్వడం విమర్శలకు నిదర్శనంగా నిలిచాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజల సౌకర్యార్థం చికెన్ వ్యర్థాలను తొలగించే టెండర్ ను సరైన వ్యక్తులకు ఇవ్వాలని కోరుకుంటున్నారు.

## ఏబీఎన్ రాధాకృష్ణపై నేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్న వైసిపి



రాప్తాడు, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని , పార్టీని వైసిపి నాయకులు భార్యలపై నీచ, నికృష్టమైన భాషతో దూషించిన వారి పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి 09-04-2026 వ ఉదయం 10 గంటలకు
ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పై మరియు ప్రచారం చేసిన వారిపైన ఏబీఎన్ లో కొత్త పలుకు పేరుతో దూషించడంపై తప్పుకు క్షమాపణ చెప్పకపోగ, మరింత దిగజారి ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా.దీనిపైన ఏబీఎన్ రాధాకృష్ణ పైన, ప్రచారం చేసిన వ్యక్తుల అందరిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాప్తాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు (కంప్లైట్) ఇవ్వడానికి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరుకాన్నారు.కావున మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ మండల,గ్రామ అనుబంధ విభాగాలు అధ్యక్షులు,మరియు సభ్యులు వై.యస్.ఆర్.సీపీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అలాగే ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయ మిత్రులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని కవరేజ్ చేయవలసిందిగా మనవి.

## పోషణ పక్షోత్సవాలను విజయవంతం చేయండి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
జిల్లాలో మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 08వ పోషణ పక్షవాడను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం తల్లి, శిశువుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మరియు అంగన్‌వాడీలను బలోపేతం చేయడం.తల్లి-పిల్లల ఆరోగ్యం, మెదడు అభివృద్ధి, మరియు జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలపై చర్చలు.
0--6 ఏళ్ల పిల్లలకు ఆటల ఆధారిత విద్య, భాషా అభివృద్ధి మరియు సృజనాత్మక కార్యక్రమాలు.పిల్లల్లో స్క్రీన్ టైమ్ తగ్గించి, బహిరంగ ఆటలను ప్రోత్సహించడం. గర్భిణీలకు శిబిరాలు, పోషకాహార వంటల ప్రదర్శన మరియు పోషణ ర్యాలీలు. ప్రమీల 'పంఖుడి' పోర్టల్ ద్వారా సమాజ భాగస్వామ్యం, పోషణ మేళాల నిర్వహణ.డాక్టర్ ఫైరోజ బేగం ఆరోగ్య శాఖ తరపున గర్భిణీలు, పిల్లల సంరక్షణకు పూర్తి సహకారం.
ఏప్రిల్ 9న జిల్లా స్థాయి ప్రారంభ కార్యక్రమం జరగనుంది. ప్రజలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ పిడి ప్రమీల, డిఎమ్‌హెచ్ఓ ఫైరోజా బేగం,డిసిపిఓ మహేష్ అధికారులు పాల్గొన్నారు




## ఏపీ డీప ఎస్సీ ఏసీ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ ను కలిసిన దివ్యాంగ ఉద్యోగ సంఘాల నాయకులు,




ఆత్మకూరు, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
విజయవాడలోని చైర్మన్ కార్యాలయంలో, దివ్యాంగ ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు మరియు శ్రేయోభిలాషులు, రాష్ట్ర దివ్యంగుల చైర్మన్ గడుపూటి నారాయణస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చైర్మన్ కు శాలువాను కప్పి పూల గుచ్చింది అందించి ఘనంగా సత్కరించారు.దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రతినిధులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం ఎల్లప్పుడూ దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని. మీరు వివరించిన సమస్యలన్నింటినీ తప్పకుండా పరిష్కరిస్తాం" అని గట్టి భరోసా ఇచ్చారు.దివ్యాంగుల అభ్యున్నతి కోసం మా సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు.

## గొటుకూరులో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించిన సర్వే అధికారులు



కూడేరు, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
కూడేరు మండల పరిధిలోని గొటుకూరు గ్రామంలో బుధవారం రీ సర్వే అధికారులు భూముల నిర్వహించారు. భూములు రీ సర్వే జరిగే సమయంలో ప్రతి ఒక్కరూ రైతులు భూములు సంబంధించిన ఆధారాలను రీ సర్వే అధికారులకు చూయించి సర్వే చేయించుకోవాలని రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ రైతులను కోరారు.

## ఏడుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు పదోన్నతి



అనంతపురం, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్న ఏడుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించారు. వీరిలో ఆరుగురు 2000 బ్యాచ్ కాగా ఇంకొకరు 2009 బ్యాచ్ కు చెందిన వారు. పదోన్నతి పొందిన ఏడుగురు ఈరోజు జిల్లా ఎస్పీ గారిని ఈరోజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ గారికి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, లక్ష్మినారాయణలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధులు ఉన్నారు.

## ఇంటింటికీ జనసేన -- ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారం




అనంతపురం, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్న ఏడుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించారు. వీరిలో ఆరుగురు 2000 బ్యాచ్ కాగా ఇంకొకరు 2009 బ్యాచ్ కు చెందిన వారు. పదోన్నతి పొందిన ఏడుగురు ఈరోజు జిల్లా ఎస్పీ గారిని ఈరోజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ గారికి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, లక్ష్మినారాయణలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధులు ఉన్నారు.